క్లుప్తంగా

ఒరిగిన విద్యుత్ స్తంభం



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామ పరిధిలోని కప్పరి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ స్తంభం కొద్ది రోజుల నుంచి ప్రమాదకరంగా మారింది. తరుచుగా కురుస్తున్న వర్షాలకు ఈ విద్యుత్ స్తంభం పూర్తిగా ఒరిగింది. దీంతో ఈదారిగుండా పోయేవారు ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫేజ్-2 కార్యవర్గం ఎన్నిక



ప్రశాంతిహిల్స్ ఫేజ్-2 నూతన కార్యవర్గం

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ ప్రశాంతి హిల్స్ ఫేజ్-2 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరహాల రావు, ఉపాధ్యక్షుడిగా చందుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా రఘోత్తంరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్వరరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా రాజేందర్‌రెడ్డి, కోశాధికారిగా శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సలహాదారుగా రాజన్న, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, సభ్యులుగా హరిప్రసాద్, సుధాకర్‌రెడ్డి, నర్సింహరెడ్డి, కృష్ణ, సింగయ్య నియమితులయ్యారు. కాలనీ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

హరితహారం అందరి బాధ్యత

కమిషనర్ వెంకట్రాం



మొక్కలు పంపిణీ చేస్తున్న కమిషనర్

తుక్కుగూడ: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం సూచించారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జపాల భావనతో కలిసి ఆయన మొక్కలను పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం తుక్కుగూడలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేసే ప్రదేశాన్ని కమిషనర్ సందర్శించారు. వీధులు, రోడ్లు, గృహాల మధ్య నీరు నిల్వకుండా చూడాలని కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

కడ్తాల్: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌడ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాధారం మహేశ్‌గౌడ్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు, చేతి వృత్తుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బత్తుల ఆంజనేయులుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌గౌడ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా పాల్గొన్నారు.

బీజేపీ మీడియా కన్వీనర్‌గా రవిరాథోడ్ నియామకం

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గ బీజేపీ మీడియా కన్వీనర్‌గా ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన రవిరాథోడ్‌ను నియమించారు. ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి పాల్గొని మీడియా కన్వీనర్‌గా రవిరాథోడ్‌కు నియామకపు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపల్‌నాయక్, కాసుల వెంకటేశ్, పరమేశ్‌గౌడ్, శ్రీనివాస్, పాషా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



పాటిగూడలో బోనాలతో మహిళలు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధిలోని ఇంజాపూర్, రాగన్నగూడలోని పాటిగూడలో ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తుర్కయంజాల్‌లోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిక్షణకు కేరాఫ్.. ఇండోర్ స్టేడియం





సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం (ఇన్‌సెట్‌లో) క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న చిన్నారి

- అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం
- ప్రతి విభాగంలో శిక్షణ ఇస్తున్న కోచ్‌లు
- ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కైవసం

హుడాకాంప్లెక్స్: క్రీడల్లో శిక్షణకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం కేరాఫ్‌గా మారింది. ఇక్కడ చాలామంది శిక్షణ తీసుకొని ఎన్నో జాతీయ పతకాలు సాధించారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో మంచి శిక్షణ అందిస్తూ వివిధ క్రీడల్లో విద్యార్థులు, యువతను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. అదే విధంగా అంతర్జాతీయ క్రీడా పరికరాలతో ఇక్కడ బాలలకు శిక్షణ ఇస్తున్నారు. తెలంగాణ సర్కార్ క్రీడలకు గుర్తింపునిచ్చి ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో పలువురు ఇక్కడ శిక్షణ తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ పతకాలు కొల్లగొడుతున్నారంటే అతిశయోక్తి లేదు. అథ్లెటిక్స్, క్రికెట్, హ్యాండ్బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, ఖోఖో, స్విమ్మింగ్, స్కేటింగ్, వాలీబాల్ తదితర అంశాల్లో కోచ్‌లు శిక్షణ ఇస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ఈ స్టేడియంలో దాదాపు 2500 మంది క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారు.

శిక్షణ తీసుకోవాలనుకునేవారు..

శిక్షణ తీసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు పై నెంబర్లతో పాటు స్టేడియం కార్యాలయం ఫోన్ నెం. 040-24032833లో సంప్రదించవచ్చు.

కోచ్‌ల వివరాలు:

బ్యాడ్మింటన్	ఫణికిషోర్: 9866095912
వాలీబాల్	రమాదేవి: 900092041
క్రికెట్	రాజశేఖర్: 9912114789
స్విమ్మింగ్	సంజయ్‌సింగ్: 9700882801
టెన్నిస్	మధుసూదనాచారి: 9666281961
స్కేటింగ్	యాదయ్య: 9346662588
జిమ్నాస్టిక్స్	స్వర్ణలత: 8148450218
అథ్లెటిక్స్	సాయిబాబారెడ్డి: 9703838987
బాస్కెట్‌బాల్	సైదులు: 9908801432

అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ



విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా నిబంధనలు పాటిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యువతకు శిక్షణ అందజేస్తున్నాం. స్టేడియంలో అంతర్జాతీయ క్రీడా పరికరాలు, ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇవ్వడం మా ప్రత్యేకత. ఇక్కడ వేలాది మంది విద్యార్థులు, యువత శిక్షణ తీసుకుంటున్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధిస్తున్నారు. నాణ్యమైన శిక్షణ అందిస్తున్నాం,

– ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు, డీఎస్‌డీఓ, రంగారెడ్డి జిల్లా

ప్రభుత్వ ప్రోత్సాహం బావుంది



ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు క్రీడాకారుల్లో ఉత్సాహం నింపింది. ఆగస్టు మొదటి వారంలో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం కానున్నాయి. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేస్తున్నాం. క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం చాలా బావుంది. రాష్ట్రస్థాయి పోటీలకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదిక కావడం ఆనందంగా ఉంది.

– రాఘవరెడ్డి, పీఈటీ ఉపాధ్యాయుల సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు

సీఎం కప్ పోటీలతో జోష్



సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు సరూర్‌నగర్ స్టేడియం వేదిక కావడంతో ఈ స్టేడియం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం కప్ పోటీల్లో రంగారెడ్డి జిల్లాకు అత్యధిక కప్‌లు సాధించాం. కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి బహుమతి, జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ ఎక్సర్సైజ్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి సాధించారు. జిమ్నాస్టిక్స్-టేబుల్ వాయుల్ట్ (మహిళల విభాగం) మొదటి బహుమతి జిల్లాకు రావడంతో స్టేడియంకు ప్రాధాన్యత పెరిగింది.

– రవికుమార్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి

మురుగు సమస్య పరిష్కరించండి

కాంగ్రెస్ నేత మల్లారెడ్డి



రోడ్డుపై నిలిచిన మురుగును పరిశీలిస్తున్న మల్లారెడ్డి

బడంగ్‌పేట్: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ 24వ డివిజన్‌లోని ఎంఆర్ఆర్ కాలనీ, జయశంకర్ కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ 24వ డివిజన్ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి ఆదివారం కాలనీలను సందర్శించారు. వరదనీటితో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీలో మురుగు పరుగులు పెడుతోందన్నారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. కోమటి కుంట చెరువులోకి సుమారు 20కి పైగా కాలనీల మురుగు వచ్చి చేరి కంపు కొడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎంఆర్ఆర్ కాలనీలోకి డ్రైనేజీ మురుగు రివర్స్‌లో వస్తుందని సుమారు 50 మంది కుటుంబాలు బాత్‌రూమ్స్, వాష్‌రూమ్స్ వాడలేని పరిస్థితి ఉందని అన్నారు. కార్పొరేషన్ అధికారులు పేదలు ఉంటున్న కాలనీలంటే చిన్నచూపు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇళ్లల్లోకి వచ్చే మురుగు సమస్యను తీర్చడం చేతకాదుకాని చెరువులను సుందరీకరణ చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ట్రంక్‌లైన్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలకు వెళ్లే అంతర్గత మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులివ్వండి



అనితారెడ్డికి బొకే ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డికి హర్షగూడ గ్రామస్తుల వినతి

మహేశ్వరం: హర్షగూడ గ్రామానికి జెడ్పీ నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని హర్షగూడ ఉపసర్పంచ్ రవినాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నగరంలోని ఆమె నివాసంలో కలిసి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, డ్వాక్రా భవనాల నిర్మాణాలు, పాఠశాల భవనాల నిర్మాణానికి జెడ్పీ నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి హర్షగూడ గ్రామాభివృద్ధికి అదనంగా నిధులు ఇవ్వాలని కోరడంతో ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హర్షగూడ ఎంపీటీసీ విజయ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలయ్యగౌడ్, రాజునాయక్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న సభ్యులు

మహేశ్వరం: కందుకూరు మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా థర్డ్ పార్టీ వెరిఫికేషన్ టీమ్ సభ్యులు ఆదివారం పర్యటించారు. పారిశుద్ధ్యానికి సంబంధించి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించారు. గ్రామంలో 15 కుటుంబాలకు సంబంధించి వ్యక్తిగత మరుగుదొడ్ల ఉపయోగం, నిర్వహిస్తున్న విధానం, తడిపొడి చెత్త వేరుచేసే విధానం అంశాలను పరిశీలించారు. పరిశుభ్రం, పచ్చదనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి, మాదాపూర్ సర్పంచ్ సాయిలు, ఎంపీడీఓలు వెంకటరాములు, అమృతారెడ్డి, డీఎల్‌పీఓ కళ్యాణి, ఎంపీఓ రవీందర్‌రెడ్డి, ఏపీఓ కవిత, స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్ లోకేష్‌కుమార్, టీఏ రవికుమార్, గోవర్ధన్, సీసీ మైసయ్య, కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న శేఖర్‌రెడ్డి



రోడ్లను బాగుచేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు

బడంగ్‌పేట్: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్లు, కట్టలు, కాలనీల అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీంతో బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లో 40 ఫీట్లు, 30 ఫీట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. స్థానికులతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయపల్లి శేఖర్‌రెడ్డి సొంత నిధులతో జేసీబీలను తెప్పించి ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత మట్టి రోడ్లను చదును చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీధర్‌రావు, అమరేందర్‌రెడ్డి, శివకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కాలనీవాసులు ఉన్నారు.

కరుణాకర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



గజమాలతో అభిమానుల స్వాగతం



కరుణాకర్‌రెడ్డిని సన్మానించిన మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నగరంలోని కర్మాన్‌ఘట్ హనుమాన్ ఆలయం నుంచి భారీఎత్తున బైక్, కార్ల ర్యాలీతో కరుణాకర్‌రెడ్డి స్వగ్రామం తుమ్మలూరు వరకు తరలివెళ్లి కేక్ కట్ చేయించారు. తుక్కుగూడ, బడంగ్‌పేట్, మహేశ్వరం మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించి మహేశ్వరం గేటు వద్ద క్రేన్ సహాయంతో భారీ గజమాలను కరుణాకర్‌రెడ్డికి వేసి శుభాకాంక్షలు తెలిపారు. కరుణాకర్‌రెడ్డి ఉదయం మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తుమ్మలూరు సర్పంచ్ సురేఖారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీహరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, రావిర్యాల మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను పునఃప్రారంభించండి

యాచారం గ్రామస్తుల వినతి

యాచారం: సాగర్ రోడ్డునుంచి ఆర్టీసీ బస్సులను పునః ప్రారంభించాలని ప్రయాణికులు పేర్కొన్నారు. యాచారం నుంచి తెల్లవారుజామున నగరానికి వెళ్లే ప్రయాణికులకు ప్రైవేట్ వాహనాలే దిక్కవుతున్నాయి. యాచారం మండల కేంద్రం నుంచి ఉదయం 5 గంటల నుంచి 6:30 గంటల మధ్యన 300 మందికి పైగా ప్రయాణికులు నగరానికి వెళ్లొస్తున్నారు. కోవిడ్ అనంతరం సాగర్‌రోడ్డుపై ఉదయం నడిచే బస్సులను ఆర్టీసీ నిలిపేసింది. నిత్యం యాచారం నుంచి వంద మందికి పైగా మహిళలు పూలను విక్రయించడానికి నగరానికి వెళ్తారు. ఆ సమయంలో బస్సులు లేకపోవడంతో వారు ప్రయివేట్ వాహనాలనే అనుసరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సులను పునఃరుద్ధరించాలని ప్రయాణికులు కోరారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

విద్యాశాఖమంత్రి సబితారెడ్డి

- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

బడంగ్‌పేట్: మహేశ్వరం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధితో పాటు కుర్మల్‌గూడలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడతానని విద్యాశాఖమంత్రి సబితారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడకు చెందిన బీజేపీ జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సబితారెడ్డి ఆహ్వానించారు. వారితో పాటు సుమారు 400కు పైగా వివిధ పార్టీలనుంచి నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. పుట్టిపెరిగిన కుర్మల్‌గూడ అభివృద్ధి జరగడం లేదని మా ప్రాంత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. కుర్మల్‌గూడ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కుర్మల్‌గూడ రోడ్డును నాలుగులైన్లుగా విస్తరించి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. నాడు భూములు ఇచ్చినవారు, కోల్పోయిన రైతులకు వారం రోజుల్లో వచ్చి జాగాల సర్టిఫికెట్లు అందజేస్తానన్నారు. కుర్మల్‌గూడలో కొత్త స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని, అలాగే బస్తీ దవాఖానాను కూడా మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే తుక్కుగూడలో 52 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని.. అలాగే స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ రోహిణి రమేష్, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, మాజీ ప్రతినిధులు, మహిళలు, కుర్మల్‌గూడ, ఇందిరానగర్, జేఎస్ఎన్‌యూఆర్ఎం మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కులవృత్తుల అభివృద్ధికి కృషి ...

తుక్కుగూడ: రాష్ట్రంలోని కులవృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్, తుక్కుగూడ గ్రామాలకు చెందిన ముదిరాజ్‌లు నగరంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలను పూర్తిచేస్తామన్నారు. తుక్కుగూడ సూరంచెరువుకు ఎఫ్‌టీఎల్ భౌగోళిక సరిహద్దు ఏర్పాటుతో పాటు, శ్మశానవాటికకు ప్రహరిని నిర్మిస్తామన్నారు. ఇందుకు గాను ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు లావణ్య, సత్యానారాయణ, కృష్ణ, దశరథ, శివ, బాలు, నర్సింహ తదితరులు ఉన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తాం..

మీర్‌పేట: కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి సబితారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని కాలనీల సంక్షేమ సంఘాలతో ఎస్‌వైఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో ప్రతి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు కావాల్సిన వసతుల గురించి తెలుసుకున్నారు. సమావేశంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు లావణ్య, రేఖ, అనిల్‌యాదవ్, బీరప్ప, రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మీర్‌పేట అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, నాయకులు దీప్‌లాల్‌చౌహాన్, రవీందర్‌రెడ్డి, రమేష్, లక్ష్మణ్, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాలో వీధిదీపాల ఏర్పాటు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పెంటతండాకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ లైట్‌లను ఏర్పాటు చేసి చేయూతనందించారు. మున్సిపాలిటీ పరిధిలోని పెంటతండాకు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి నుంచి దాదాపు కిలోమీటరు దూరంలో ఉందని, వీధిదీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నామని ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణనాయక్, నాయకులు కిషోర్‌నాయక్, శంకర్‌లు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేశ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారు తండాకు వీధిదీపాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కిశోర్‌నాయక్, శంకర్, కిరణ్, పరమేశ్ పాల్గొన్నారు.

నటుడు సోనూసూద్‌ను కలిసిన షాబుద్దీన్

కడ్తాల్: ప్రముఖ నటుడు సోనూసూద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం ముంబై నగరంలోని ఆయన నివాసంలో మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు షాబుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోనూసూద్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తురుమ్‌ఖాన్ నిర్మాత ఆసీఫ్ జానీ ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

హుడాకాంప్లెక్స్: కాలనీల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్‌కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సీఎఫ్ఎస్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు 77 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో 20 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కాలనీ ప్రధాన కార్యదర్శి వీఎస్ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శస్త్ర చికిత్సకు ఎంపిక చేసిన వారిని సెంటర్ ఫర్ సైట్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించి, అవసరమైన మందులు, కళ్లద్దాలను ఇస్తామన్నారు. కార్యక్రమంలో సీఎఫ్ఎస్ కంటి ఆస్పత్రి బృందం, క్యాంపు ఇన్‌చార్జి సత్యనారాయణ, డా.విజయశ్రీ, వాణి, నాగేంద్ర, డాక్టర్స్‌కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళా మండలి అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, కోశాధికారి ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నాగేందర్ పాల్గొన్నారు.

సేవాగుణం కలిగి ఉండాలి

లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మహేంద్ర కుమార్‌రెడ్డి



అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మహేశ్వరం: అన్నదానం మహాదానం అని జిల్లా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ డా.జి.మహేంద్ర కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ కందుకూరు అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచంలోనే ఆకలి కేకలను చూసి ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదానం కంటే గొప్పదనం ఇంకా ఏమీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు. జిల్లా లయన్స్ క్లబ్ అదనపు కోశాధికారి అంజయ్య, సభ్యులు వెంకటరంగారెడ్డి, వెంకటేశ్వర్లు పలువురు పాల్గొన్నారు.